క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన యువకులతో సబితారెడ్డి

కందుకూరు: మండలంలోని సార్లరావులపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్‌నాయక్, గౌతమిరామ్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఉపేందర్‌నాయక్, దేవేందర్‌నాయక్, రాజ్‌కుమార్, నరేశ్, వెంకటేశ్, రఘు, రాజేశ్, శ్రీకాంత్ తదితరులకు సబితారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీరామ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, నాయకులు జంగయ్య, మోహన్, బాలునాయక్, శ్రీనివాస్, రాజేశ్, భాస్కర్, శ్రీను, దీక్షిత్‌రెడ్డి పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డిని గెలిపించుకుందాం

కాంగ్రెస్ నాయకుడు జంగారెడ్డి



మాట్లాడుతున్న జంగారెడ్డి

బడంగ్‌పేట్: చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బడంగ్‌పేట్ ఇన్‌చార్జి బొక్క జంగారెడ్డి అన్నారు. గురువారం బడంగ్‌పేట్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల బరిలో నిలిచిన రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డికి చేవెళ్ల పార్లమెంట్‌ను కానుకగా ఇవ్వాలన్నారు. అందరూ కలిసికట్టుగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, లోకేందర్‌రెడ్డి, సామ వరుణ్‌రెడ్డి, బాలకృష్ణ, అమృతనాయుడు, విజయ్‌కుమార్, భీమిడి చంద్రపాల్, సుభాన్‌యాదవ్, ఆనంద్‌రెడ్డి, అశోక్, శ్రీధర్, విఘ్నేశ్వర్, ప్రశాంత్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఐలయ్య, శ్రీశైలం, కొమురయ్య, మహేశ్, అరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదానందస్వామికి గౌరవ డాక్టరేట్



అవార్డు అందుకుంటున్న సదానందస్వామి

కందుకూరు: హైదరాబాద్‌కు చెందిన చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నోజిగూడకు చెందిన కాకి సదానందస్వామి గురువారం రవీంద్రభారతిలో డాక్టరేట్ అవార్డు అందుకున్నాడు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న అతడిని గుర్తించి ఆ సంస్థ డైరెక్టర్ వైఎస్ చిన్నారావు, ఆర్గనైజేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ అనోస్ అవార్డు అందజేశారు. తనకు అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని ఈ సందర్భంగా సదానందస్వామి పేర్కొన్నారు.



కొందుర్గు: తుమ్మలపల్లిలో ఈద్గాలో..



షాద్‌నగర్: షాద్‌నగర్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



చేవెళ్ల: ఆలూరులో..

భక్తిశ్రద్ధలతో రంజాన్



షాద్‌నగర్: షాద్‌నగర్ ఈద్గా వద్ద చిన్నారులు

ఉపవాసాలు, ప్రార్థనలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లింలు అన్ని మండలాల్లో గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్–ఉల్–ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు ఈద్గాలు, మసీద్‌ల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మత గురువులు రంజాన్ విశిష్టతను తెలిపారు. అనంతరం చిన్నపెద్దా తేడా లేకుండా ఒకరినొకరు పరస్పరం ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఉదయం నుంచే ఈద్గాలు, మసీదుల వద్ద సందడి నెలకొంది. ఈ పండగ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రజల్లో భక్తిభావం, స్నేహభావాన్ని పెంపొందిస్తుందని పలువురు పేర్కొన్నారు.



కొందుర్గు: మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శంకర్, నాయకులు



షాద్‌నగర్: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల: కందవాడలో..



కేశంపేట: నిర్దవెల్లిలో..



నందిగామ: ముస్లింలకు స్వీట్ పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



షాబాద్: షాబాద్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి



మొయినాబాద్‌రూరల్: శుభాకాంక్షలు తెలుపుతున్న ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు యాదయ్య



మొయినాబాద్‌రూరల్: ముస్లింలతో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి



చేవెళ్ల: ముస్లింలతో ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల: శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నాయకులు



చేవెళ్ల: శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బీజేపీతోనే దేశం మరింత అభివృద్ధి

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య

షాద్‌నగర్: బీజేపీతోనే దేశం మరింత అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు హరిభూషణ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనలో దేశంలో పదేళ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను గడపగడపకూ వెళ్లి వివరించాలని సూచించారు. మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులుగా జంబుల నర్సింలు, శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మంగ విజయ్, రంగన్న, బాగం మధు, రాము, రాజు, లీగల్ సెల్ సభ్యులుగా శ్యాంసుందర్, కాసోజు శివకుమార్, ఓబీసీ మోర్చా సభ్యుడిగా మెడిగ శ్రీనివాసులు, కార్యదర్శిగా అక్షయ్ తివారీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.



నియామకపత్రాలు అందజేస్తున్న బాబయ్య, తదితరులు

సమావేశాన్ని విజయవంతం చేయండి

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం నేడు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యకర్తల విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. మండల కేంద్రంలోని నూర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, జెడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డిలు పాల్గొననున్నట్లు గురువారం ఆయన ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీరామ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

షాద్‌నగర్: శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలో నిర్వహించే శ్రీరామ శోభాయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారి రమేశ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య ఆవిష్కరించారు. శోభాయాత్రను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, కొంకళ్ళ చెన్నయ్య, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బస్వం, రఘు, చెట్ల వెంకటేశ్, సూర్యప్రకాశ్, బాల్‌రాజ్‌గౌడ్, అందె మోహన్, రాజేందర్‌రెడ్డి, రమేశ్, శివప్రసాద్, రాఘవేందర్, శ్రావణ్, హరిభూషణ్, సాయి, అంజి, శ్రీహరి, రాజు, అక్షయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ఆదరణ చూసి ఓర్వలేకే విమర్శలు'



ప్రచార రథం, కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

కొత్తూరు: ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్‌ఎస్‌లు లేనిపోని ఆరోపణలు చేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుదర్శన్‌గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన పట్టణంలో పలువురు నాయకులతో కలిసి కాంగ్రెస్ ప్రచార రథంతో పాటు ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్‌ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినట్లు ఆరోపించారు. అయినా ఆర్థిక ఒడిదుడుకులను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే ఉందన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్, జనార్దన్‌చారి, సత్తయ్య, శ్రీను, జగన్, మహిపాల్, రామకృష్ణ, తేజ పాల్గొన్నారు.

పూలే బోధనలు ఆచరణీయం



షాద్‌నగర్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, నాయకులు

షాద్‌నగర్: మహాత్మా జ్యోతిరావు పూలే ఎంచుకున్న మార్గం, ఆయన బోధనలు అందరికీ ఆచరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పూలే జయంతిని గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న జ్యోతిపూలే విగ్రహానికి ఎమ్మెల్యే, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి ఎనలేనిదన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, రఘునాయక్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చెన్నయ్య, బస్వం, శ్రీనివాస్, రాజేందర్, సిద్దార్థ, తుపాకుల శేఖర్, రవి, ప్రవీణ్, బచ్చలి నరేశ్, రాజేశ్‌గౌడ్, అశోక్, శంకర్, శేఖర్, శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు మరువలేనివి

షాబాద్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ పేర్కొన్నారు. గురువారం షాబాద్, నాగర్‌గూడలో గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య, నాయకులు రాజేందర్‌గౌడ్, నర్సింలు, ఆంజనేయులు, వెంకటయ్య, రవీందర్, మానయ్య, వెంకట్‌యాదవ్ ఉన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి

కొత్తూరు: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నాయకులు, పాలకులు కృషి చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కోరారు. గురువారం పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలో, పట్టణంలోని ముఖ్య కూడలిలో కాంగ్రెస్ నాయకులు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



కొత్తూరు: పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



చేవెళ్లలో..

చేవెళ్ల: మండల కేంద్రంలోని పూలే విగ్రహం వద్ద గురువారం పలు పార్టీల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వసంతం, వెంకట్‌రెడ్డి, ఆగిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వీరేందర్‌రెడ్డి, మధుసూదన్‌గుప్తా, రాములు, మల్లారెడ్డి, శ్రీను, మల్లేశ్, పాండు, జనార్దన్, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు ఎస్.ప్రవీణ్, ప్రభాకర్, గణేశ్, మధు, తదితరులు ఉన్నారు.

మొయినాబాద్: మండల కేంద్రంలో గురువారం పలువురు నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు రాజు, విశ్వకర్మ సంఘం నాయ కుడు శ్రీనివాస్‌చారి, న్యాయవాది కిరణ్ పాల్గొన్నారు.



షాబాద్‌లో..



కొందుర్గు: చౌదరిగూడలో..



మొయినాబాద్‌లో..

నిధులు రాక.. పనులు సాగక



అసంపూర్తిగా జీపీ భవన నిర్మాణం

అసంపూర్తిగా ఎత్‌మార్‌పల్లి జీపీ భవనం

మొయినాబాద్‌రూరల్: గత ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు పాలన భవనాలు కరువు కావడంతో కొత్త జీపీలుగా అవతరించిన పల్లెలు ప్రత్యేక కార్యాలయాలు లేక సిబ్బంది, ప్రజాప్రతినిధులు అవస్థలు పడ్డారు. మండల పరిధిలోని ఎత్‌మార్‌పల్లి గ్రామం కొత్త జీపీగా గత ప్రభుత్వంలో ఏర్పడింది. ఈ ఎత్‌మార్‌పల్లి గ్రామం అప్పట్లో నక్కలపల్లి జీపీకి అనుబంధ గ్రామంగా ఉండేది. తండాలు, చిన్న అనుబంధ గ్రామాలను అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ఎత్‌మార్‌పల్లి డ్వాక్రా భవనంలో గ్రామ పంచాయతీ పాలన నాలుగు సంవత్సరాల పాటు కొనసాగింది. ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో 20 లక్షలను మంజూరు చేసింది. దీంతో అప్పటి సర్పంచ్ గుండాల నవనీతరాజు, పాలకవర్గంతో కలిసి తీర్మానం చేసి నూతన జీపీ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పురాతన భవనాన్ని కూల్చివేసి పనులు చేపట్టారు. ఆరునెలల నుంచి పనులు పిల్లర్ల వరకు కొనసాగాయి. దాదాపు 8 లక్షల వరకు ఖర్చు చేసి పనులు చేశారు. ప్రభుత్వం ద్వారా 20 లక్షలు మంజూరైనా ఏ ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని మాజీ సర్పంచ్ నవనీతరాజు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన నిధులు నేటికీ రాకపోవడం, పనులు చేపట్టినా ఖర్చు చేసిన డబ్బులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ డిప్యూటీ డీఈ వివిజయ్‌కుమార్‌ను వివరణ కోరగా.. ఎత్‌మార్‌పల్లిలో నూతనంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులు పిల్లర్ల వరకు పూర్తయ్యాయి. జరిగిన పనుల బిల్లుల కోసం ప్రతిపాదన పంపించాం. ప్రభుత్వం ద్వారా బిల్లులు వస్తే పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.